# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.30.04.2025.

**పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు**

- **సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.**
- **ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.**
- **పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.... డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు.**

ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ది, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.30.04.2025 తేదిన పదవీ విరమణ చేసిన 11 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు ఇన్ చార్జ్ పోలీసు కమిషనర్ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు, ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ కృష్ణమూర్తి నాయుదు గారు మరియు పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

**పదవీవిరమణ పొందిన వారి వివరాలు :**

| క్ర.సం | పేరు | హోదా | విధులు నిర్వహణ |
|---|---|---|---|
| (1) | శ్రీమతి పి.వి.రమణ | సూపరిండెంట్ | సి.పి.ఓ |
| (2) | శ్రీ అబ్దుల్ కలామ్ | సబ్ఇన్స్పెక్టర్ | వన్ టౌన్ పోలీస్ స్టేషన్ |
| (3) | శ్రీ కె.రామకృష్ణం రాజు | సబ్ఇన్స్పెక్టర్ | సి.ఎస్.బి. |
| (4) | శ్రీ ఏ. శ్రీనివాస రావు | సబ్ఇన్స్పెక్టర్ | మూడవ ట్రాఫిక్ పి.ఎస్. |
| (5) | శ్రీ కె. సత్యనారాయణ | సబ్ఇన్స్పెక్టర్ | సూర్యరావు పేట పి.ఎస్. |
| (6) | శ్రీమతి కె.వి.డి.మల్లేశ్వరి | సబ్ఇన్స్పెక్టర్ | సి.సి.ఆర్.బి. |
| (7) | శ్రీ ఏ.రామరావు | అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ | మూడవ ట్రాఫిక్ పి.ఎస్. |
| (8) | శ్రీ సి.హెచ్.కృష్ణారెడ్డి | అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ | సి.సి.ఆర్.బి. |
| (9) | శ్రీ ఎల్.విజయ రాజు | హెడ్ కానిస్టేబుల్ | పి.సి.ఆర్. |
| (10) | శ్రీ డి. శ్రీనివాస రావు | హోంగార్డు | సి.టి.సి |
| (11) | శ్రీమతి ముల్లంగి సుబ్బులు | హోంగార్డు | వన్ టౌన్ పోలీస్ స్టేషన్ |

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ. పి. ఎస్. గారు, ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ కృష్ణమూర్తి నాయుడు గారు, ఎ. ఓ. శ్రీమతి సునీత గారు, ఎ. ఆర్. ఎ.సి.పి. డి. ప్రసాదరావు గారు, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీ శ్రీనివాసరావు గారు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

★ ★ ★